క్లుప్తంగా

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

దొర్నిపాడు: బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్చాలని ఎంపీడీఓ సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ బడికి రాని పిల్లల వివరాలను సేకరించి వారిని బడికి వచ్చేలా చేయాలన్నారు. అనంతరం ఎంఈఓ రామచంద్రయ్య మాట్లాడుతూ బడి బయట పిల్లల వివరాలను వలంటీర్లు గూగుల్ ఫాంలో నమోదు చేయాలన్నారు. సర్వేను వెల్ఫేర్ అసిస్టెంట్లు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, హెచ్ఎం శ్రీనివాస రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు పూర్తి చేయించండి

రుద్రవరం: గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలని పీఆర్ సీసీ క్రిష్టారెడ్డి సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని ఆర్.నాగులవరం, రుద్రవరం, చిన్నకంబలూరు, కోటకొండ తదితర గ్రామాల్లో నిర్మితమైన, నిర్మితమవుతున్న గ్రామ సచివాలయ, ఆర్బీకేలను పరిశీలించారు. ఆయన వెంట డీఈ లక్ష్మీనరసింహులు, ఏఈలు కమాల్‌బాషా, వెంకటరాముడు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

బాచేపల్లి యువకుడికి డాక్టరేట్



మాబుషరీఫ్

ఆళ్లగడ్డ: మండల పరిధిలోని బాచేపల్లి గ్రామానికి చెందిన మాబుషరీఫ్‌కు కె.ఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్లు డాక్టర్ డీవీ అశోక్ కుమార్, డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ నరసింహారావుల పర్యవేక్షణలో కంట్రోల్ సిస్టమ్స్ స్పెషలైజేషన్ ఇంజినీరింగ్ విభాగంలో చేసిన పరిశోధనలకు గానూ తనకు డాక్టరేట్ అందజేశారని మాబుషరీఫ్ మంగళవారం తెలిపారు.

పంట కోతతో దిగుబడుల అంచనా

గోస్పాడు: పంట కోతతో దిగుబడులు అంచనా వేసేందుకు వీలవుతుందని ప్రకృతి వ్యవసాయ నంద్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రారెడ్డి, అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ సలాం అన్నారు. మండలంలోని జిల్లెల్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కింద రైతు బాలమద్దిలేటి సాగు చేసిన వరి పొలంలో మంగళవారం పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5''5 మీటర్లలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 14.980 కిలోలు దిగుబడి వచ్చిందన్నారు. ఎకరాకు 32 బస్తాలు వస్తాయని అంచనా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కరీమ్‌బాషా, రామకృష్ణ, రామాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం



మాట్లాడుతున్న శిల్పా నాగినిరెడ్డి

నంద్యాల(అర్బన్): పేదింటి మహిళలు ఆర్థిక స్వావలంబనను సాధించడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశామని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్‌పర్సన్ నాగినిరెడ్డి అన్నారు. ఎన్‌జీఓ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నాగినిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు 8 వేల మంది మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్‌ల్లో శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ పొందిన మహిళలు సొంత కాళ్లపై నిలబడి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ పూర్ణిమ, టైలరింగ్ శిక్షకురాలు మున్ని, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత వైఎస్‌దే

నంద్యాల(అర్బన్): ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి యూనిస్ తెలిపారు. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి ముస్లింలను ఆదుకున్నారన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రిజర్వేషన్లు కల్పించడంతోనే ఎంతో మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితాల్లో స్థిరపడ్డారన్నారు. రాజకీయ ప్రతినిధులుగా ఎందరో ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 10 శాతానికి పెంచి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

నంది బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ

నంద్యాల(న్యూటౌన్): వచ్చేనెల 28, 29 తేదీల్లో జరిగే నంది బాలోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నాగేష్, గౌరవ సలహాదారు శంకరయ్య, నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ రామరాజులు పాల్గొన్నారు.

ఆడుదాం... విజయ పథాన నిలుద్దాం

- ప్రారంభమైన 'ఆడుదాం ఆంధ్ర' రిజిస్ట్రేషన్లు
- ఐదు విభాగాల్లో ఎంపిక పోటీలు
- ఉత్సాహం చూపుతున్న క్రీడాకారులు



యాళ్లూరులో ఆడుదాం ఆంధ్రాకు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సచివాలయ సిబ్బంది

ఆడుదాం ఆంధ్ర లోగో

నంద్యాల(న్యూటౌన్)/గోస్పాడు: రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం పేరుతో 15 ఏళ్ల పైబడిన యువతీ, యువకులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర ఐదు విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో డిసెంబర్ 15న పోటీలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు.

ఇన్‌చార్జ్‌ల నియామకం..

గ్రామ, వార్డు స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు జిల్లాలోని 29 మండలాల్లో ఇన్‌చార్జ్‌లను నియమించారు. వీరి ద్వారా క్రీడా పాఠశాల మైదానాలను ఎంపిక చేస్తారు. పాఠశాలల్లోని పీఈటీ, పీడీ, ప్రధానోపాధ్యాయుల వివరాలు సేకరించారు. అంపైర్ల వివరాలను ఈనెల 30లోగా నమోదు చేయనున్నారు. జిల్లా స్థాయిలో అంబాసిడర్స్, అత్యుత్తమ క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

గ్రామ, వార్డు స్థాయి నుంచి..

పోటీలను ముందుగా గ్రామ, పట్టణాల్లోని వార్డు స్థాయిలో నిర్వహిస్తారు. తర్వాత మండల, పట్టణ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు విజేతలకు క్రీడా పరికరాలు, నియోజకవర్గ జిల్లా, రాష్ట్రస్థాయి విజేతలకు నగదు బహుమతులు అందజేస్తారు.

జట్టు సభ్యులు ఇలా..

వాలీబాల్ జట్టులో 6 నుంచి 12 మంది, కబడ్డీ జట్టులో 7 నుంచి 12 మంది, ఖోఖో జట్టులో 9 నుంచి 12 మంది, క్రికెట్ జట్టులో 11 నుంచి 16 మంది, బ్యాడ్మింటన్ జట్టులో ఇద్దరు చొప్పున క్రీడాకారులు ఉంటారు. పోటీల ఇన్‌చార్జ్‌లుగా గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఏఈ, ఈఓఆర్‌డీలు వ్యవహరిస్తారు.

విజేతలకు నగదు బహుమతులు..

పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ విజేతలకు నియోజకవర్గ స్థాయిలో రూ.35 వేలు ప్రథమ, రూ.15 వేలు ద్వితీయ, తృతీయ బహుమతి రూ.5వేలు, జిల్లా స్థాయిలో రూ.60 వేలు ప్రథమ బహుమతి, రూ.30వేలు ద్వితీయ బహుమతి, రూ.10వేలు తృతీయ బహుమతి అందించనున్నారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీల్లో బ్యాడ్మింటన్ విజేతలకు రూ.5 లక్షలు ప్రథమ బహుమతి, రూ.3 లక్షలు ద్వితీయ బహుమతి, రూ.2 లక్షలు తృతీయ బహుమతులు అందిస్తారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ విజేతలకు రూ.2లక్షలు ప్రథమ బహుమతి, రూ.లక్ష ద్వితీయ బహుమతి, రూ.50వేలు తృతీయ బహుమతులు అందజేస్తారు.

పోటీల నిర్వహణకు కసరత్తు

ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోటీలను వచ్చే డిసెంబర్ 15న తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లాంచనంగా ప్రారంభిస్తారు. ఐదు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలి. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడంతో ఎంతో మంది ఉత్తమ క్రీడాకారులు తయారవుతున్నారు.

– రాజు, జిల్లా క్రీడా సాధికారత కో ఆర్డినేటర్, నంద్యాల

'ఆడుదాం..ఆంధ్ర'కు దరఖాస్తు చేసుకోండి

రుద్రవరం/దొర్నిపాడు/శిరివెళ్ల: ఆడుదాం ఆంధ్ర పోటీలకు 15 ఏళ్ల దాటిన బాల, బాలికలు దరఖాస్తు చేసుకోవాలని రుద్రవరం, దొర్నిపాడు, శిరివెళ్ల ఎంపీడీఓలు మధుసూదనరెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం సూచించారు. మంగళవారం వారు తమ కార్యాలయాల్లో వేర్వేరుగా మాట్లాడారు. ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తోందన్నారు. క్రీడల్లో పాల్గొన దలచిన క్రీడాకారులు డిసెంబర్ 13లోపు 1902 ద్వారా లేదా సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 26 వరకు పోటీలు ఉంటాయన్నారు. ఒక్కో క్రీడాకారుడు రెండు క్రీడల్లో మాత్రమే పాల్గొనాల్సి ఉంటుందన్నారు. వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు అనర్హులన్నారు.

జీఓ విడుదల చేయాలి

నంద్యాల(న్యూటౌన్): మహిళా టీచర్ల చైల్డ్ కేర్ లీవ్‌ను సర్వీసు మొత్తంలో ఎప్పుడైనా వాడుకునే విధంగా జీఓ విడుదల చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరావు కోరారు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపాదిత సెలవులకు దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే నగదు జమ చేయాలని కోరారు. మధ్యంతర భృతి 20 శాతం ఇవ్వాలని, 12వ పీఆర్సీని ప్రకటించాలని కోరారు. కేజీబీవీ పాఠశాలలకు ప్రత్యేక వార్డెన్లను నియమించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

రుద్రవరం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చందలూరు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని తెలియజేసి, వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని టీడీపీ నాయకులు షూరిటీ పేరుతో ఇళ్ల వద్దకు వచ్చి మాయమాటలు చెబుతుంటారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తున్న జగనన్ననే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఏఈలు రాఘవేంద్రారెడ్డి, ప్రమోద్, ఏఓ శ్రీక్రిష్ణ, ఏపీఓ ప్రతాప్, వివిధ శాఖల ఉద్యోగులు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా అందించండి

రుద్రవరం: బియ్యం కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని తహసీల్దారు రవీంద్రప్రసాదు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని చౌక దుకాణాల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో కార్డుదారులకు సరుకులు సక్రమంగా అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఫిర్యాదులు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సివిల్ సప్లై గోదాము నుంచి ప్రతి నెలా 30 లోపు సరుకులు చౌక దుకాణాలకు చేరాలన్నారు. అక్కడి నుంచి డీలర్లకు సరుకులు చేరడంలో తూకాలు తక్కువగా వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయని అలాంటివేవి లేకుండా చూడాలని గోదాము అధికారి అంజికి సూచించారు. సరుకులు చేరగానే డీలర్లు 1 నుంచి 17వ తేదీ వరకు లబ్ధిదారులకు అందజేయాలన్నారు.



డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లకు సూచనలిస్తున్న తహసీల్దారు

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

పేదలకు అండగా జగనన్న



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల(అర్బన్): వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతునగర్, శిల్పా నగర్‌లలో కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్లను అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకు ఏనాడు పేదలు గుర్తుకు రాలేదని, అలాంటిది ఇప్పుడు బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే నమ్మేది ఎవరు అని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి ఎగ్గొట్టే నైజం చంద్రబాబుది అని, నాలుగేళ్లలో జగనన్న పాలనలో జరిగిన మేలును ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి దీవించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, డైరెక్టర్ శశికళారెడ్డి, వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకటశీను, వెంకటేశ్వరరెడ్డి, శివాజీ శీను, రమేష్, మధుగోపాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భాస్కరరెడ్డి, అనిల్‌అమృతరాజ్, రహంతుల్లా పాల్గొన్నారు.

పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

నంద్యాల(అర్బన్): అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేశ సామాజిక తత్వ వేత్త, సంఘసేవకుడు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యే శిల్పా రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సమాన హక్కులు కల్పించడం, అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే నిరంతరం శ్రమించాడన్నారు. సమసమాజ స్థాపనలో పూలే భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పాంషావలి, డైరెక్టర్లు, సుబ్బరాయుడు, శశికళారెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, విజయభాస్కర్, పట్టణ అధ్యక్షుడు పున్నాశేషయ్య, జాకీర్‌హుసేన్, పార్థుడు, కిరణ్, లక్ష్మినారాయణ, కాల్వనాగరాజు, రామచంద్రుడు, కత్తిశంకర్, కారురవికుమార్, మునెయ్య, శ్రీరాములు, రహంతుల్లా, గోపాల్‌రెడ్డి, అనిల్‌అమృతరాజ్ పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు

- మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ముస్లిం మైనార్టీ సంక్షే శాఖ ప్రభుత్వ సలహాదారు డీఎస్ హబీబుల్లా పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఎంపీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులికొండన్న, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర పాల్గొన్నారు.
- మాలమహానాడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మేకల లింగస్వామి, బెల్లం రాజ్‌కుమార్, సర్వయ్య, శ్రీనివాసులు, ఏసేబు తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం పద్మావతి నగర్ ఆర్చి వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హబీబుల్లా, ముస్లిం నాయకులు

అట్టహాసంగా 'పల్లెకు పోదాం'



ఎస్ లింగందిన్నెలో సంక్షేమ బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం.



పథకాల అమలుపై ఆరా తీస్తున్న అధ్యక్షుడు

ఆళ్లగడ్డ: పల్లెకు పోదాం కార్యక్రమం నియోజకవర్గంలో అట్టహాసంగా కొనసాగుతోంది. మండలంలోని ఎస్ లింగందిన్నె గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్ అధ్యక్షతన 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి హాజరై ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందిన లబ్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొట్టె నాగేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ తహీర్‌హుసేన్, ఎంపీటీసీ హేమలత, నాయకులు నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, దత్తయ్య, దస్తగిరి ఉన్నారు.

పథకాలతో పేదల అభివృద్ధి

శిరివెళ్ల: ప్రభుత్వ పథకాలతో పేదల అభివృద్ధి సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చెన్నూరులో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. అంతకుముందు జరిగిన సభలో ఎంపీడీఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామ సచివాలయ పరిధిలోని చెన్నూరు, ఇసుకపల్లె, మోత్కలపల్లె గ్రామాలకు నాలుగేళ్లలో రూ.31.87 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచు చిట్టిబాబు, ఎంపీటీసీ సులోచన, బోయలకుంట్ల సర్పంచు జింకల నాగన్న, మాజీ సర్పంచు మేర్వ నాగభూషణం రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, రమణ, పార్టీ నాయకులు జనార్దన్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, హరిశ్చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యం

ఉయ్యాలవాడ: ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అన్నారు. మంగళవారం కొండుపల్లె గ్రామ సచివాలయంలో ఎంపీటీసీ సభ్యురాలు కపురం శివమ్మ, ఆర్.పాంపల్లె, కొండుపల్లె సర్పంచ్‌లు లక్ష్మీదేవి, ఇరిగెల లక్ష్మిపద్మజల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి వివరాల బోర్డును ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీఓ ఉమామహేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి తులసిరెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్‌రహీమ్, సుచరిత పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పని నాయకుడు జగన్

చాగలమర్రి: ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి హామీని అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జేసీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషు రమేష్ అన్నారు. మంగళవారం వీరు ముత్యాలపాడు-1వ సచివాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శంకరమ్మబాయి, తోడేండ్లపల్లె గ్రామ సర్పంచ్ గోవిందయ్య, ఎంపీటీసీ వెంకటరాముడు, ఉప సర్పంచ్ ఓబులేసు, నాయకులు వరికూటి సుబ్బరాయుడు, అంకాల్‌రెడ్డి, రహీమాన్, కె.దస్తగిరి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

రుద్రవరం: జగనన్నతోనే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రసాదరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ నాగేష్ ప్రజలను కోరారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నోడల్ అధికారులు శ్రీనివాసశర్మ, ప్రభాకర్‌తో కలిసి పేరూరులో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఇంకా అర్హులై ఉండి పథకాలు అందని వారుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోనేటి వసంత, మండల మాజీ ఉపాధ్యక్షుడు శాగం తిరుపతిరెడ్డి, క్రిష్టారెడ్డి, వెంకటరా మిరెడ్డి,జయరాముడు తదితరులు ఉన్నారు.

పాండురంగాపురం అభివృద్ధి

నంద్యాల(అర్బన్): మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రూ.17.78 కోట్లతో సంక్షేమాభివృద్ధి జరిగిందని ఎంపీడీఓ సుగుణశ్రీ, గ్రామ సర్పంచ్‌లు దోలావతమ్మ తెలిపారు. మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంక్షేమం, అభివృద్ధి పథకాల కింద రూ.17.78 కోట్లకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎంపీటీసీ లక్ష్మిదేవి, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు ఉమామహేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, శేషురెడ్డి పాల్గొన్నారు.



పేరూరులో లబ్ధిదారుకు జగనన్న చేసిన మేలును వివరిస్తున్న దృశ్యం

సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ సైమాన్

గోస్పాడు: సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ ఆర్థర్ సైమాన్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కారం చూపాల్సిన సమావేశానికి రాకపోవడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రాజు, ఈఓఆర్‌డీ అనసూయ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని ఎంపీపీ ఆర్థర్ సైమాన్, యాళ్లూరు ఉప సర్పంచ్ బొక్కెం నాగేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని యాళ్లూరు-2 సచివాలయంలో ఈఓఆర్‌డీ అనసూయ ఆధ్వర్యంలో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం యాళ్లూరు-2 సచివాలయ పరిధిలోని ప్రజలకు రూ.24.53 కోట్లు సంక్షేమ ఫలాలను అందజేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు భారతి, కల్యాణి, కో ఆప్షన్ మెంబర్ గోకారి పాల్గొన్నారు.